

# డాక్టర్ చెప్పిన కథలు

## – డా.శైలజ చందు



ప్రియమైన పాఠకులకు,

నమస్తే!

ఇంటికి ఎవరినైనా భోజనానికి పిలిచినపుడు అన్నీ రుచిగా కుదరాలనీ, వంట బాగుండాలని అనుకుంటాం కానీ ఏదో ఒకటి వండి పెట్టేద్దామనిపించదు. ఈ కథలు కూడా, నాకు బాగా సమయం దొరికితే, చాలా బాగా రాయాలని అనుకున్నాను. కానీ ప్రతినెలా యాంత్రికంగా నెలాఖరుకి ఒకటి రెండు రోజుల్లో రాసేశాను. మీపట్ల నాకు గౌరవం లేకమాత్రం కాదు. పని వత్తిడివల్ల. ఇలా హడావుడిగా వ్రాయడం, ఎడిటింగ్ కూడా చెయ్యకుండా పంపెయ్యడం, వల్ల నాలో తప్పు చేస్తున్న భావం పెరిగిపోతోంది.

మీ ఆదరణ నాకెంతో సంతోషాన్నిచ్చిందనడంలో సందేహం లేదు. స్నేహ పాత్రులైన కాంతిగారు, కిరణ్ ప్రభ గారు నేనేం వ్రాసినా చివరి నిముషం వరకూ కథ పంపకుండా విసిగించినా చాలా ఓపికగా కథలు ప్రచురించారు. వారిద్దరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

కొన్ని కారణాలవల్ల రెండు మూడునెలలపాటు కథలు అందించలేనందుకు క్షమించాలని కోరుకుంటున్నాను..బహుశా మళ్ళీ ఏప్రిల్ నెలలో కథ వ్రాస్తాను.

అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.

మీ

శైలజ చందు

**డాక్టర్ చెప్పిన కథలు – ఇంతవరకూ వచ్చిన భాగాలు చదవడానికి ఇక్కడ క్లిక్ చేయండి..**

Post your comments